రగులుతున్న నిరుద్యోగ తెలంగాణ

- ఒకవైపు గ్రూప్-1 అభ్యర్థుల పోరుబాట
- రేపే సుప్రీంకోర్టులో విచారణ
- మరోవైపు రేపే మెయిన్స్ పరీక్షలు షురూ
- సజావుగా సాగేనా అన్న అనుమానాలు
- సెంటర్‌కో ఎస్సైకి బందోబస్తు బాధ్యతలు
- అభ్యర్థుల పోరాటాన్ని లెక్కేచేయని సర్కార్
- సర్కార్ పంతం.. పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు

అశోక్‌నగర్ నుంచి ట్యాంక్‌బండ్ వైపు దండుగా కదులుతున్న గ్రూప్-1 అభ్యర్థులు

హైదరాబాద్, అక్టోబర్ 19 (నమస్తే తెలంగాణ): ఒకవైపు నిరుద్యోగుల పోరుబాట.. సుప్రీంకోర్టులో న్యాయపోరాటం.. సోమవారమే అభ్యర్థుల పిటిషన్‌పై విచారణ.. మరోవైపు పోలీసుల ఉక్కుపాదం.. అభ్యర్థులపై సర్కారు పంతం.. ఈ నేపథ్యంలో సోమవారమే ప్రారంభంకానున్న గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు.. దీంతో నిరుద్యోగ యువత రగిలిపోతున్నది. ప్రభుత్వ దమననీతిపై మండిపడుతున్నది. సర్కారు మొండివైఖరిపై భగ్గుమంటున్నది. పోలీసుల లాఠీ దెబ్బలకు జంకకుండా ఎదురొడ్డి పోరాడుతున్నది. ఈ పరిస్థితుల్లో గ్రూప్-1 పరీక్షలు సజావుగా సాగేనా అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. పరీక్షలు జరగుతాయా? లేదోనన్న టెన్షన్ అభ్యర్థులను పీడిస్తున్నది. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభంకానున్నాయి. అయితే జీవో-29పై అభ్యర్థులు వేసిన పిటిషన్‌పై సోమవారమే విచారణ జరగనున్నది. సోమవారం ఉదయం సుప్రీంకోర్టులో గ్రూప్ -1పై విచారణ జరగనుండగా, మరోవైపు సోమవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి గ్రూప్-1 పరీక్షలు పరీక్షలు ప్రారంభంకానున్నాయి. సుప్రీంకోర్టులో ఎలాంటి తీర్పు వస్తుందోనన్న ఉత్కంఠ అభ్యర్థుల్లో నెలకొన్నది. జీవో-29ని రద్దు చేయాలని, గ్రూప్-1 మెయిన్స్‌ను వాయిదా వేయాలని, ప్రిలిమ్స్ ఫలితాల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను పాటించాలని, అభ్యర్థులకు వచ్చిన మార్కుల వివరాలను వెల్లడించాలని, ప్రామాణిక పుస్తకాలపై స్పష్టత ఇవ్వాలన్న డిమాండ్లతో నిరుద్యోగులు గత కొంతకాలంగా పోరాడుతున్నారు. ఇంతకాలం న్యాయపోరాటం చేసిన అభ్యర్థులు తాజాగా ప్రత్యక్ష పోరుకు దిగారు. ఎంతగా అణిచివేస్తున్నా.. అభ్యర్థులు తెగించి పోరాడుతున్నారు.

అధికార మత్తులో అణచివేత

గతంలో ఎక్కడ నిరుద్యోగులు ఆందోళన చేస్తే అక్కడ వాలిపోయే కాంగ్రెస్ నేతలు.. ఇప్పుడు అదే నిరుద్యోగులు రోడ్డెక్కినా, ఆందోళన నిర్వహించినా అధికార మత్తులో అణచివేత చర్యలకు దిగుతున్నారు. 10 నెలల పాలనలో కాంగ్రెస్ సర్కారు మోసాన్ని గ్రహించిన నిరుద్యోగలోకం ఇప్పుడు ప్రత్యక్ష ఆందోళనకు దిగింది. 'మా కారణంగా మీకు ఉద్యోగాలొచ్చాయి.. మా ఉద్యోగాల సంగతేంటి?' అంటూ ఎక్కడిక్కడ నిరుద్యోగులు పాలకులను నిలదీస్తున్నారు. గెలిచిన తెల్లారే అశోక్‌నగర్‌కు వస్తా, మీ సమస్యలు పరిష్కారిస్తా.. అన్న రేవంత్‌రెడ్డి ఇప్పుడు ఎందుకు రావడంలేదని ప్రశ్నిస్తున్నారు. నిరుద్యోగులను రోడ్డెక్కించిన నేతల్లో ఒక్కరంటే ఒక్కరు కూడా ఇప్పుడు నోరేత్తడంలేదని నిరుద్యోగులు ఆగ్రహంతో ఉన్నారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం మొండిగా పరీక్షల నిర్వహణకే ఏర్పాట్లు చేస్తున్నదని మండిపడుతున్నారు.

పోలీసు పహారాలో..

రాష్ట్ర ప్రభుత్వం పోలీసు పహారాలో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసింది. నిరుద్యోగుల ఆందోళన నేపథ్యంలో ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తున్నది. ఒక్కో సెంటర్‌లో ఒక పోలీసు అధికారికి బందోబస్తు బాధ్యతలను అప్పగించింది. ఇప్పటికే ఇన్‌స్పెక్టర్, ఎస్ఐలకు పరీక్షా కేంద్రాల్లో డ్యూటీలను కేటాయించారు. గ్రూప్-1 మెయిన్స్‌లో సోమవారం క్వాలిఫైయింగ్ పేపర్ అయిన జనరల్ ఇంగ్లిష్‌తో పరీక్షలు ప్రారంభంకానున్నాయి. ఈ నెల 27 వరకు పరీక్షలు జరుగుతాయి.

563×50 ఎంతో తెలియదా!

- సీఎంకు జీవో 29పై అవగాహన ఉన్నదా?
- సీఎం స్పీచ్‌పై గ్రూప్-1 అభ్యర్థులు సందేహాలు

హైదరాబాద్, అక్టోబర్ 19 (నమస్తే తెలంగాణ): పోలీస్ అకాడమీలో గ్రూప్-1 పరీక్షల గురించి సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన స్పీచ్‌పై పలువురు అభ్యర్థులు సందేహాలు లేవనెత్తారు. రేవంత్‌రెడ్డి మాటలు మొత్తం వింటే ఆయనకు జీవో 55కి, 29కి అవగాహన లేదని స్పష్టంగా అనిపిస్తుందని పేర్కొన్నారు. 'జీవో 29 ద్వారా 1:50కి ఎంపిక చేయాలని 31 వేల చిల్లర మందిని ఎంపిక చేశారంట.. 563×50 ఎంత అవుతుందో సీఎంకు తెలీదా?' అంటూ పలువురు వివిధ మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్నారు.

- జీవో 55 వల్లే ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అన్యాయం జరుగుతుంది, జీవో 29 వల్లే ఆయా వర్గాల్లో ఎక్కువ మంది మెయిన్స్‌కి ఎంపికయ్యారు అని చెప్తున్నారు? ఇది ఆయనకు తెలిసి అన్నారా? లేక అభ్యర్థుల ఉద్యమాన్ని తానే రివర్స్‌గా అర్థం చేసుకొని అలా చెప్పారా? ఆయనకే తెలియాలి.
- అసలు మనం ఉద్యమిస్తున్నది జీవో 29కి వ్యతిరేకంగా అని కాకుండా, 1:100 కావాలని ఉద్యమిస్తున్నట్టు ఆయన మాటల్లో అర్థమవుతుంది. తెలిసి అన్నడా? తెలీక అన్నాడా?
- 10 సంవత్సరాల నుంచి పరీక్షలు పెట్టాలని ధర్నాలు చేసి.. ఇప్పుడు పరీక్షలు ఆపమని ధర్నాలు చేస్తున్నారని చెప్పున్న సీఎంకు.. అసలు సమస్య తెలియదని అర్థమైంది.
- జీవో 29 గురించి కోర్టుకు వెళ్తే మనకు ఎలాంటి రిలీఫ్ రాలేదంటే ఆ వాదనలో బలం లేదని హైకోర్టు భావించిందంట. అయ్యా సీఎం గారు దాని ఫైనల్ ఇయరింగ్ నవంబర్ 20న ఉన్నదనే విషయం కూడా మీకు తెలియదు. మీరో ముఖ్యమంత్రి.
- మీ మొండివైఖరికి త్వరలో కోర్టులే సమాధానాలు చెప్తాయి. అప్పుడు మీరు తలకాయ ఎక్కడ పెట్టుకుంటారో మీ ఇష్టం.

ఇట్లు
వేదనాభరిత మనసుతో జీవో 29కి వ్యతిరేకంగా నిరసనలు తెలుపుతున్న ఓ గ్రూప్-1 అభ్యర్థి

జీవో 29 ప్రకారమే గ్రూప్-1 పరీక్ష

- పోలీస్ డ్యూటీమీట్ ముగింపులో సీఎం రేవంత్
- గ్రూప్-1పై ఏంచేద్దాం?: మంత్రుల తర్జనభర్జన
- పొన్నం ఇంట్లో మూడు గంటలపాటు మంతనాలు

హైదరాబాద్, అక్టోబర్ 19 (నమస్తే తెలంగాణ) : రాష్ట్ర ప్రభుత్వం జీవో-29 ప్రకారమే గ్రూప్-1 నోటిఫికేషన్ జారీ చేసిందని, ఆ మేరకే మెయిన్ పరీక్షలు నిర్వహిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టంచేశారు. హైదరాబాద్‌లోని పోలీస్ అకాడమీలో జరిగిన 'పోలీస్ డ్యూటీ మీట్-2024' ముగింపు కార్యక్రమంలో సీఎం పాల్గొని మాట్లాడారు. పోలీస్ సిబ్బంది పిల్లల కోసం 50 ఎకరాల్లో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను ప్రారంభిస్తామన్నారు. జీవో-29 ప్రకారమే ప్రిలిమ్స్ ఫలితాల్లో 1:50 ప్రకారం మెయిన్‌కు సెలెక్ట్ చేశామని తెలిపారు. కోర్టులు కూడా ప్రభుత్వం చేపట్టిన పరీక్ష విధానాన్ని సమర్థించాయని గుర్తుచేశారు. సోమవారం నుంచి గ్రూప్-1 పరీక్షలు జరుగుతాయని అభ్యర్థులం తా హాజరుకావాలన్నారు. ఆందోళన చేస్తున్న అభ్యర్థులపై కేసులు పెట్టొద్దని పోలీసులకు సూచించారు.

మంత్రుల తర్జనభర్జన

జీవో 29ను రద్దు, గ్రూప్-1 పరీక్షలు వాయిదా వేయాలని పెద్ద సంఖ్యలో అభ్యర్థులు ఆందోళనకు దిగడంతో ప్రభుత్వ పెద్దలు ఆలోచనలో పడినట్టు తెలిసింది. నిరసనలను దృష్టిలో పెట్టుకొని మెయిన్ పరీక్షలపై ఏం చేయాలని మంత్రుల్లో చర్చ ఉత్పన్నమైనట్టు సమాచారం. ఇందులో భాగంగా శనివారం రాత్రి హైదరాబాద్‌లోని మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ నివాసంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, పలువురు మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. చర్చల్లో మంత్రులు దామోదర రాజ నర్సింహ, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ పాల్గొన్నారు. వీరంతా గ్రూప్-1 పరీక్షలు, జీవో 29 అంశం, అభ్యర్థుల విజ్ఞప్తులు, అభ్యంతరాలు, వాయిదా సాధ్యాసాధ్యాలపై సుదీర్ఘం గా చర్చించినట్టు తెలిసింది.

వాయిదా కోరిన పీసీసీ చీఫ్?

గురువారం గ్రూప్-1 అభ్యర్థులతో మాట్లాడిన సందర్భంలో పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ వారికి ఇచ్చిన హామీ మేరకు ఈ పరీక్షలు వాయిదా వేయాలని మంత్రులను కోరినట్టు తెలిసింది. శనివారం భారీస్థాయిలో ఆందోళన జరగడం, అందుకు ప్రతిపక్షాలు కలిసి రావడంతో కాంగ్రెస్‌పై వ్యతిరేకత వస్తుందనే అంశాన్ని మహేశ్‌కుమార్ గౌడ్ చర్చల్లో ప్రస్తావించినట్టు తెలిసింది. ఇప్పటికే బీఆర్ఎస్‌కు ఈ విషయంలో అస్త్రాన్ని ఇచ్చామని బాధపడుతున్న కొందరు మంత్రులు సైతం.. ఇదే అంశాన్ని ప్రస్తావించినట్టు తెలిసింది. పరీక్షలు కచ్చితంగా నిర్వహిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పడం, ఏర్పాట్లు కూడా పూర్తవడంతో తాజా పరిణామాలపై మంత్రులు తర్జనభర్జన పడ్డట్టు తెలిసింది.

న్యాయపరంగా వెళ్లాలనే చర్చ

జీవో 29పై న్యాయపరంగా ముందుకు వెళ్తే ఎలా ఉంటుందనే అంశాన్ని కూడా మంత్రులు చర్చించినట్టు తెలిసింది. ఇప్పటికిప్పుడు పరీక్షలు వాయిదా వేస్తే పరిణామాలు ఏంటి? లేదా జీవోలో మార్పులు చేస్తే పరిణామాలు ఎలా ఉంటాయి? అనే అంశం పై చర్చించినట్టు సమాచారం. అభ్యర్థులెవరికీ నష్టం జరగదని బుజ్జగిస్తూనే పరీక్షలపై ముందుకు వెళ్లేలా నేడు మీడియా ముఖంగా సమగ్ర ప్రకటన విడుదల చేయాలని నిర్ణయించినట్టు తెలిసింది.

పొంకణాలు కొట్టినోళ్లు ఇప్పుడేరి?

- అశోక్‌నగర్ వెళ్లి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తమన్న రాహుల్, రేవంత్ ఎక్కడ?
- సంఘీభావం తెలిపితే అరెస్టులా?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, అక్టోబర్ 19 (నమస్తే తెలంగాణ): ఎన్నికలప్పుడు అశోక్‌నగర్ వెళ్లి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని పొంకణాలు కొట్టిన రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి ఇప్పుడెక్కడున్నరు? అని, ప్రజాపాలన అని ప్రగల్భాలు పలికిన రేవంత్‌రెడ్డికి గ్రూప్-1 అభ్యర్థులతో చర్చలు జరిపేందుకు భయమెందుకు? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ బిడ్డలకే కొలువులు దక్కాలని కేసీఆర్ అహోరాత్రులు కష్టపడి సాధించిన 95 శాతం స్థానిక రిజర్వేషన్లను రేవంత్‌రెడ్డి సర్కారు తొక్కిపెట్టే కుట్రచేస్తున్నదని కేటీఆర్ ధ్వజమెత్తారు. రాష్ట్రపతి ఆమోద ముద్ర కోసం సుదీర్ఘకాలం నిరీక్షించి చివరికి సాధించిన 95శాతం రిజర్వేషన్లను ఎత్తగొట్టేందుకే గ్రూప్-1 మెయిన్ అభ్యర్థులతో రేవంత్ సర్కారు చర్చలు జరపటం లేదని మండిపడ్డారు. గ్రూప్-1 అభ్యర్థుల ఆందోళనపై స్పందిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరున్న అధ్యాపకులు, విషయ నిపుణులతో రూపొందించిన సిలబస్‌తో తెలుగు అకాడమీ పుస్తకాలు ముద్రిస్తే, అవి ప్రామాణికాలు కాకుండా వికీపీడియా ప్రామాణికంగా పేర్కొనటం అత్యంత దుర్మార్గమని చెప్పారు. గ్రూప్-1 అభ్యర్థుల ఫిటిషన్ ప్రస్తుతం సుప్రీం కోర్టులో ఉన్నదని, సోమవారం విచారణ ఉన్నదనే విషయం తెలిసికూడా ప్రభుత్వం మొండిగా ఎందుకు వ్యవహరిస్తున్నదో అర్థం కావడం లేదన్నారు. తమ పార్టీ నాయకులు సైతం విద్యార్థులకు సాయం అందించేందుకు సుప్రీం కోర్టుకు వెళ్లారని, న్యాయస్థానంపై తమకు విశ్వాసం ఉన్నదని, మధ్యప్రదేశ్‌లో జరిగిన ఉదంతాన్ని ఆయన గుర్తుచేశారు. ఆ రాష్ట్ర ప్రభుత్వం ఇలాగే వ్యవహరిస్తే సుప్రీం కోర్టు కలుగజేసుకోవటంతో పరీక్షను తిరిగి నిర్వహించిన దాఖలాలున్నాయని వివరించారు.

> గ్రూప్-1 అభ్యర్థులకు ధైర్యం కోసం నేను వస్తానని చెప్పగానే అశోక్‌నగర్‌లో భారీగా పోలీసులను మోహరించడంలో ఆంతర్యమేంటి? -కేటీఆర్

> సీఎం శిఖండి రాజకీయాల్లో భాగంగానే బండి సంజయ్‌ని ముందు పెట్టిండు. బండితో ఊడు కాలదు..పీలీ లేదు. బండి సంజయ్ ఏమైనా పోటీపరీక్షలు రాసిండా? అయనతో అయ్యేది పేపర్‌లీక్ తప్ప ఏదీ లేదు. -కేటీఆర్

నిరసన తెలిపే హక్కులేదా?

శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వారి గొంతు నొక్కుతున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. అభ్యర్థులకు సంఘీభావంగా వెళ్లిన మాజీ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ సీనియర్ నేతలు ఆర్ఎస్ ప్రవీణ్, దాసోజు శ్రావణ్‌ను ఎందుకు అరెస్టు చేశారని నిప్పులు చెరిగారు. వారి అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నట్టు చెప్పారు.

ప్రభుత్వం పడిపోతుందని భయమా?

'సర్కార్ పడిపోతుందని సీఎం రేవంత్‌రెడ్డికి భయం పట్టుకున్నది.. అందుకే సీఎం దోస్త్ అయిన కేంద్రమంత్రి బండి సంజయ్‌ని సీఆర్‌పీఎఫ్ బలగాలను ఇచ్చి అశోక్‌నగర్‌కు పంపిండు' అని కేటీఆర్ విమర్శించారు. అశోక్‌నగర్‌లో అభ్యర్థులకు బాసటగా ఉండేందుకు వస్తానని చెప్పగానే అక్కడ భారీగా పోలీసులను మోహరించడంతో ఆంతర్యమేమిటని భగ్గుమన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా బుద్ధితెచ్చుకొని అభ్యర్థులతో చర్చలు జరపాలని, వారి ఆవేదనను అర్థం చేసుకొని పరీక్షలు వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. చర్చలు ఎవరితో జరపాలనే విచక్షణ కూడా ప్రభుత్వానికి లేదని విమర్శించారు. ప్రభుత్వమే అభ్యర్థులతో చర్చలు జరిపితే వారికి పార్టీ కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం రాదు కదా? అని ప్రశ్నించారు.

సర్కార్‌పై గ్రూప్ మార్చ్

మొదటిపేజీ తరువాయి...

అందినవారిని అందినట్టే కొడుతూ, చెదరగొట్టే ప్రయత్నం చేస్తుండటంతో వెల్లువలా తరలిరావడంతో పోలీసులు వెనక్కి తగ్గారు. నిరుద్యోగుల నినాదాలతో అశోక్‌నగర్ పరిసరాలు దద్దరిల్లాయి. ప్లకార్డులతో నిరసన ప్రదర్శనకు దిగారు. 'జీవో నంబర్ 29ని రద్దు చేయాలని, గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను రీషెడ్యూల్ చేయాలని, ప్రిలిమ్స్ ఫలితాల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకటించాలి' అని ముక్తకంఠంతో నినదించారు. అశోక్‌నగర్‌లో శాంతియుతంగా జరుగుతున్న తమ ఆందోళనను ప్రధాన మీడియా పట్టించుకోవడం లేదని పలువురు అభ్యర్థులు బహిరంగంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతా ముఖ్యమంత్రికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

నినాదాలతో హోరెత్తిన ట్యాంక్‌బండ్

అశోక్‌నగర్ నుంచి ర్యాలీగా బయలుదేరిన వేలాదిమంది అభ్యర్థులు ప్లకార్డులు చేతబూని నినాదాలతో హోరెత్తించారు. జీవో 29ను రద్దు చేయాలి, రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలి, జీనా హైతో మర్నా సీకో, సీఎం డౌన్ డౌన్, వియ్ వాంట్ జస్టిస్, ఇదేమీ రాజ్యం ఇదేమి రాజ్యం.. దొంగల రాజ్యం దోపిడీ రాజ్యం, 'పోలీసు జులుం నశించాలి' అంటూ దారి పొడవునా నిరుద్యోగులు నినదించారు. గ్రూప్-1 అభ్యర్థుల ఆందోళనలను వివిధ సోషల్ మీడియా గ్రూపుల్లో చూసిన ఇతర అభ్యర్థులు, నిరుద్యోగులు సైతం తరలివచ్చి ర్యాలీలో చేరిపోయారు. దీంతో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ ఆర్టీస్ క్రాస్‌రోడ్ నుంచి, లోయర్ ట్యాంక్‌బండ్‌లోని రామకృష్ణ మఠం వరకూ అభ్యర్థుల జన సందోహం కనిపించింది.

గ్రూప్-1 అభ్యర్థులకు 'బండి' మద్దతు

మూడు రోజులుగా గ్రూప్-1 పరీక్షలను రీ షెడ్యూల్ చేయాలన్న అభ్యర్థుల ఆందోళనలకు ప్రజల నుంచి వస్తున్న అనూహ్య స్పందనను తెలుసుకొని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ శనివారం ఆందోళనలో పాల్గొన్నారు. సెక్రటేరియట్‌కు ర్యాలీగా వెళ్తున్న అభ్యర్థులతో కలిసి నడిచారు. ఇందులో ఏబీవీపీ విద్యార్థి సంఘం, బీజేవైఎం నేతలు కలిసి వచ్చారు. బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బీజేవైఎం నేతలు, అభ్యర్థులతో కలిసి కూర్చొని నిరసన తెలిపారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారుతుండటంతో పోలీసులు బండి సంజయ్‌ని అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేయడంతో ఏబీవీపీ, బీజేవైఎం నేత లు అడ్డుకున్నారు. దీంతో కొద్దిసేపు పోలీసులకు ఏబీవీపీ, బీజేవైఎం కార్యకర్తలకు వాగ్వాదం, తోపులాట జరిగింది. దీంతో బండి సంజయ్‌ని పోలీసులు అక్కడి నుంచి తమ వాహనంలోకి ఎక్కించుకొని నాంపల్లిలోని బీజేపీ కార్యాయానికి తరలించారు. బండి సంజయ్‌ని పోలీసు వాహనంలోకి ఎక్కించే క్రమంలో.. ఆయనే 'నన్ను లోపలికి గుంజు.. లోపలికి గుంజు' అని ఓ కానిస్టేబుల్‌కు చెప్పడంతో.. అతను బండి సంజయ్‌ని వాహనం లోపలికి నెట్టారు. 'లోపలికి గుంజు' అన్న బండి సంజయ్ వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి.

సచివాలయం ప్రధాన ద్వారం వద్ద బైఠాయింపు

వేలాదిగా తరలివచ్చిన అభ్యర్థులు సెక్రటేరియట్ ముట్టడికి ప్రయత్నించారు. ప్రధాన ద్వారం వద్ద కూర్చొని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పోలీసుల దమననీతిని ప్రశ్నిస్తూనూ సాక్షాత్తూ సచివాలయం ఎదుట కన్నీటి పర్యంతమయ్యారు. ఈసారి రిజర్వేషన్ల కింద ఉద్యోగం రాకపోతే.. చావే దిక్కంటూ.. పలువురు బోరున విలపించారు. అశోక్‌నగర్ ఆందోళనలను వరుసగా ఫేస్‌బుక్, ఎక్స్ ఖాతాల్లో పోస్టుచేసిన వారి అకౌంట్లను బ్లాక్ చేయించారు.

ఆందోళనను పక్కదారి పట్టించేందుకు బీజేపీ కుట్ర

బీజేపీ మహిళా నాయకులను ముందు పెట్టి.. గ్రూప్-1 అభ్యర్థులకు మద్దతుగా వచ్చిన బీఆర్ఎస్ నేతలపై దాడికి ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, ఇతర బీఆర్ఎస్ నేతలను ఏమీ అనొద్దని, ఇది మంచి పద్ధతి కాదని, ఆందోళన పక్కదారి పట్టించే విధంగా ప్రవర్తించొద్దని పలువురు గ్రూప్-1 అభ్యర్థులు బీజేపీ నేతలకు చేతులెత్తి దండం పెట్టి, కాళ్లు మొక్కి కోరారు. అయినా అవేం పట్టించుకోకుండా 'బీఆర్ఎస్ గోబ్యాక్' అంటూ నినాదాలు చేశారు. వారి దాడి ప్రయత్నాన్ని కవర్ చేస్తున్న మీడియా ప్రతినిధులపైనా బీజేపీ మహిళా కార్యకర్తలు దౌర్జన్యం ప్రదర్శించారు. దీంతో గ్రూప్-1 అభ్యర్థులు బీజేపీ నేతలను సముదాయించే ప్రయత్నం చేశారు.

బీఆర్ఎస్వీ, బీఆర్ఎస్ నేతల అరెస్టు

రూల్ ఆఫ్ రిజర్వేషన్‌కు వ్యతిరేకంగా తీసుకొచ్చిన జీవో 29ను రద్దు చేయాలని సుప్రీంకోర్టుకు వెళ్లిన గ్రూప్-1 అభ్యర్థులకు అండగా.. ఢిల్లీ వెళ్లి తిరిగొచ్చిన బీఆర్ఎస్ నేత, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అభ్యర్థుల ఆందోళనల్లో పాలుపంచుకున్నారు. బీఆర్ఎస్ నేతలు ఎమ్మెల్యే ముఠా గోపాల్, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, దాసోజు శ్రవణ్, ముఠా జైసింహా, గజ్జల నగేశ్, బీఆర్ఎస్వీ నేతలు పాల్గొన్నారు. అశోక్‌నగర్ నుంచి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, శ్రీనివాస్‌గౌడ్ విద్యార్థులతో కలిసి నడిచారు. ఈ సందర్భంగా వారిని పోలీసులు అరెస్టు చేశారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ 'ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తున్నది. తక్షణం జీవో 29ను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఆ నాడు కేసీఆర్ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 55ను పునరుద్ధరించిన తర్వాతే పరీక్షలు నిర్వహించాలి. అంతవరకూ గ్రూప్-1ను వాయిదా వేయాలని కోరారు.

నిరుద్యోగుల డిమాండ్లు ఇవే..

1. జీవో 29 రద్దు చేయాలి
2. గ్రూప్-1 మెయిన్స్ రీషెడ్యూల్ చేయాలి
3. ప్రిలిమ్స్ ఫలితాల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయాలి
4. అభ్యర్థుల మార్కుల వివరాలను వెల్లడించాలి
5. ప్రామాణిక పుస్తకాలపై స్పష్టత కావాలి
6. కోర్టు కేసులు క్లియర్ చేసి ఎలాంటి న్యాయపరమైన చిక్కులు లేకుండా భర్తీ అయ్యేలా చూడాలి
7. పోస్టుల సంఖ్యను పెంచాలి
8. పరీక్షల నిర్వహణలో పారదర్శకత పాటించాలి
9. పరీక్షలు పూర్తయి, భర్తీ ప్రక్రియ వరకూ ఒకటే హాల్‌టికెట్ నంబర్ ఉండాలి
10. తప్పనిసరిగా బయోమెట్రిక్ తీసుకోవాలి
11. హైదరాబాద్‌తోపాటు వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ వంటి ముఖ్య నగరాల్లో కూడా మెయిన్స్ పరీక్ష కేంద్రాలకు అవకాశం ఇవ్వాలి.
12. అవినీతికి ఆస్కారం లేకుండా నియామక ప్రక్రియ జరిగేలా చూడాలి

మరిన్ని వార్తలు ntnews.com లో చూడగలరు

MAKE IN INDIA
Ministry of Micro, Small and Medium Enterprises, Government of India
MSME MICRO, SMALL & MEDIUM ENTERPRISES
GOVERNMENT OF INDIA
MSME - DEVELOPMENT & FACILITATION OFFICE, BALANAGAR, HYDERABAD
EXHIBITION CUM TRADE FAIR
UNDER PM VISHWAKARMA SCHEME
At
MSME-DFO, HYDERABAD
ON 21st Oct' - 23rd Oct' 2024

VENUE ::	MSME-DFO, BALANAGAR, HYDERABAD
OBJECTIVE ::	Micro Small and Medium Enterprises- Development and Facilitation Office (MSME-DFO), Hyderabad, Ministry of MSME, Government of India, organizing an exhibition cum trade fair under PM Vishwakarma Scheme from **21st Oct' 2024 to 23rd Oct 2024 at MSME-DFO, Hyderabad from 10.00 am to 6.00 pm.** Participant are from the following trades i.e. carpenters, boat makers, armourers, blacksmiths, hammer and tool kit makers, locksmiths, goldsmiths, potters, sculptors, stone breakers, cobblers, masons, basket makers, mat makers, coir weavers, broom makers, doll and toy makers, barbers, garland makers, washer men, tailors and fishing net makers. The objective of the exhibition is to provide extensive support to artisans and craftspeople engaged in 18 traditional trades, fostering their skill development, financial stability, and market accessibility. The scheme aims at holistic development of artisans and craftsman in state of Telangana.
For more details & registrations contact	Shri S.V. Dashrath, Asst.Director Mob: 9948735898 Office Phone: 040-23078131-32-33 (Off); Telefax : 023078857 Email: msmevdp22@gmail.com&dcdi-hyd@dcmsme.gov.in

కళ్యాణమస్తు
..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో
రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:
16 Year's Experience
Dr. Smt. Konala Bhagyalakshmi Reddy, Astrologer,
Ex:Telangana Marriage Bureau Association.
H.O.: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O.: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439

వధువు కావలెను
★రెడ్డి:33 Yrs, 6 Ft, MS, SWE, USA 400K P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9701960229
★కాపు:30 Yrs, 5'10", B.Tech, SWE, 23 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888
★మున్నూరుకాపు:27 Yrs, 5'10", B.Tech, SWE, 12 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9030315599
★పద్మశాలి:31 Yrs, 5'11", B.Tech, MBA, Analyst, 15 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9010051444
★గౌడ్స్:28 Yrs, 5'9", B.Tech, MS, SWE, USA, 120K P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999
★ గంగపుత్ర:30 Yrs, 5'7", B.Tech SWE, 25 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9701960229
★ముదిరాజ్: 31 Yrs, 5'8", MS, SWE, USA, 140K P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888
★CASTE NO BAR: 30 Yrs, 5'8", MBA, Manager, 24 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9030315599
★SC మాల: 30 Yrs, 5'7", B.Tech, Team Leader, 2 Lakhs P/M గల వరుడికి తగిన వధువు కావలెను. 9010051444
★SC మాదిగ: 31Yrs, 5'5", B.Tech, SWE, 25 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999

వరుడు కావలెను
★ రెడ్డి:29 Yrs, 5'5", MS, SWE, 120 K P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9701960229
★కాపు:27 Yrs, 5'4", CA, Deputy Manager, 10.5 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9246960888
★మున్నూరుకాపు:27 Yrs, 5'5", B.Tech, SWE, 10.5 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9030315599
★పద్మశాలి:25 Yrs, 5'2", B.Tech, SWE, 8 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9010051444
★గౌడ్స్:28 Yrs, 5'3", M.Tech, SWE, 6.5 Lakhs గల వధువుకు తగిన వరుడు కావలెను. 7207930999
★గంగపుత్ర:28 Yrs, 5'3", B.Tech, MBA, Manager, 12.6 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9701960229
★ముదిరాజ్:29 Yrs, 5'2", B.Tech., SWE, 14 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను.